బీజేపీలో పలువురి చేరిక



కిషన్‌రెడ్డితో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

కీసర: ఉగాది పండగను పురస్కరించుకొని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మంగళవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి క్రోధినామ సంవత్సర ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దమ్మాయిగూడ మున్సిపల్‌కు చెందిన 11వ వార్డు కౌన్సిలర్ వెంకటరమణ తన అనుచరులతో కలిసి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మేడ్చల్ జిల్లా రూరల్ అధ్యక్షుడు పటోళ్ల విక్రంరెడ్డి, కౌన్సిలర్లు బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, మహేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు నిత్యావసర సరుకుల పంపిణీ



మేడ్చల్: రంజాన్ పండగ సందర్భంగా పట్టణంలోని పేద ముస్లిం కుటుంబాలకు కౌన్సిలర్ మణికంఠగౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పట్టణ పరిధిలోని వివిధ వార్డులలో ఉన్న 300 పేద ముస్లిం కుటుంబాలకు ఆయన బియ్యం, చక్కెర, డ్రైఫ్రూట్స్, పప్పులు, నూనె, సేమియాలతో కూడిన పండగకు అవసరమయ్యే సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మోనార్క్, సంతోష్‌గౌడ్, లాయక్‌అలీ, జమాల్, అహ్మద్, తౌఫిక్ బాబు, అంజత్, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అవిశ్వాసంపై ప్రత్యేక సమావేశం

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్‌పై సహచర కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం రసవత్తరంగా మారింది. చైర్ పర్సన్ ఒంటెద్దు పోకడ అని ఆరోపిస్తూ ఆమెను ఎట్టి పరిస్థితుల్లో పీఠంపై కూర్చోనివ్వబోమని 12 మంది కౌన్సిలర్లు అవిశ్వాసంపై సంతకాలు చేసి మార్చి 16 కలెక్టర్ కార్యాలయంలో అందజేసి క్యాంపు రాజకీయానికి తెరలేపారు. కౌన్సిల్‌లో మొత్తం 18 మంది కౌన్సిలర్లు ఉండగా అవిశ్వాసంపై 12 మంది సంతకాలు చేయడంతో బుధవారం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించనున్న ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని ఆర్డీఓ కౌన్సిల్ సభ్యులకు నోటీసులు అందజేశారు.

చలివేంద్రం ప్రారంభం



శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ఏర్పాటు చేసిన చలివేంద్రం

మేడ్చల్: శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కాపు సంఘం నాయకులు ప్రారంభించారు. పట్టణంలో జాతీయ రహదారి సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. పాదచారుల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వికలాంగుల కాలనీ చౌరస్తాలో..



వికలాంగుల కాలనీలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నిహారికగౌడ్, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ వికలాంగుల కాలనీ ప్రధాన చౌరస్తాలో బూడిద శ్రీకాంత్ జ్ఞాపకార్థం బీఆర్ఎస్ 28వ డివిజన్ అధ్యక్షుడు బూడిద వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం కార్పొరేటర్ కారింగుల నిహారికగౌడ్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్‌గౌడ్ హాజరై ప్రారంభించారు. రమేష్‌చారి, బండకింది ప్రసాద్‌గౌడ్, మహేందర్‌యాదవ్, కిషోర్, చంద్రశేఖర్, రమేష్, మురళీ, కృష్ణ, అశోక్, సోను, రాజు, శ్రీను, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో దాహార్తి తీర్చేందుకు..

కుషాయిగూడ: వేసవిలో దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడతాయని ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నే సుబ్రహ్మణ్యం అన్నారు. కుషాయిగూడ పారిశ్రామికవాడలో ఉత్తరాంధ్ర సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ కూలర్ చలివేంద్రాన్ని ఆయన మంగళవారం ఆయన ప్రారంభించారు. మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, సేవా సమితి ఫౌండర్ అధ్యక్షుడు దండుగుల తారకేశ్వర్‌రావు, వంజరపు సింహాచలం, ఎర్రంనాయుడు, బైరి లక్ష్మణ్, చిన్నికృష్ణ, బోడ శ్రీనివాసరావు, శేషగిరి, కోటేశ్వరరావు, రాము, అనిల్‌కుమార్, ఆనంద్‌రెడ్డి, శంకర్ నారాయణ, ఉమామహేశ్వరరావు, తిరుపతిరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి



ఉప్పల్ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డితో కలిసి కమిటీని ప్రకటిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

కుషాయిగూడ: రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి కమిటీని ఆమె ప్రకటించారు. అధ్యక్షుడిగా సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కె.సుజిత్‌రెడ్డి, రాజుగౌడ్, ముస్తాక్, యాదగిరి, హీరాలాల్‌నాయక్, బాలనరసింహ, వెంకట్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గోపాల్‌యాదవ్, ఎస్.వంశీరాజ్, ప్రధాన కార్యదర్శిగా బొడిగె ప్రభుగౌడ్, జాయింట్ సెక్రటరీలుగా ఎల్.సత్యనారాయణ, లక్ష్మయ్య, వీరు, పాండు, రమేష్, కోశాధికారిగా వి.శ్రీనివాస్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కరిముల్లా, శివగౌడ్, పెద్దపల్లి శ్రీనివాస్, సదానందం, శ్యాంప్రసాద్, నారాయణరెడ్డిలను నియమించారు.

గ్రౌండ్ వాటర్.. డౌన్..



కాలనీలలో వాటర్ ట్యాంకర్లు

మేడ్చల్‌లో తొమ్మిదేళ్ల క్రితం సీన్ రిపీట్

- రోజురోజుకూ ఎండుతున్న బోర్లు
- చెరువుల్లో తగ్గుతున్న నీటి మట్టం
- జోరందుకున్న ట్యాంకర్ల వ్యాపారం
- మేడ్చల్ తూర్పు వైపు కాలనీల్లో కష్టాలు మరూ..

మేడ్చల్: ఓవైపు మండుతున్న ఎండలు.. మరో వైపు అడుగంటుతున్న భూగర్భ జలాలతో మేడ్చల్ పట్టణవాసులకు ఇబ్బందులు తప్పడం లేదు. రోజురోజుకూ నీటి సమస్య అధికం అవుతోంది. ముఖ్యంగా బహుళ అంతస్తుల భవనాలకు నీటి ఇబ్బందులు తప్పడం లేదు. బోర్లలో క్రమేపీ భూగర్భ జలాలు అడుగంటుతుండటంతో ట్యాంకర్లను ఆశ్రయిస్తున్నారు. చెరువులకు దూరంగా ఉన్న కాలనీల్లో ఏప్రిల్ మొదటి వారంలోనే సమస్య ప్రారంభం కావడంతో రాబోయే రోజుల్లో సమస్య పట్టణమంతా విస్తరించే ప్రమాదం కనిపిస్తోంది. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నీటి సరఫరా బాగానే ఉన్నా బహుళ అంతస్తులకు సరిపడా లేకపోవడంతో వారు ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోంది.

మేడ్చల్‌కు తూర్పు వైపు కాలనీల్లో..

మేడ్చల్ పట్టణం మధ్యలో నుంచి 44వ జాతీయ రహదారి వెళ్తోంది. జాతీయ రహదారికి ఒక వైపు పాత మేడ్చల్, కొన్ని కాలనీలు, కాలనీ పైభాగంలో రెండు చెరువులు ఉన్నాయి. మరోవైపు కేఎల్ఆర్ నగర్, బాలాజీనగర్, ఉమానగర్, వెంకట్రామయ్య కాలనీ, ఎంఆర్ఆర్ కాలనీ, రాఘవేంద్రనగర్ కాలనీ తదితర కాలనీలు ఉన్నాయి. మేడ్చల్‌కు జీవనోపాధి కోసం వచ్చిన వారు ఈ ప్రాంతంలోనే అధికంగా నివాసం ఉంటున్నారు. కాలనీల్లో సగం జనాభా ఉంటున్నారు. ఈ కాలనీలు చెరువులకు దూరంగా ఉండటంతో ఈ ప్రాంతాల్లో వేసవి దృష్ట్యా త్వరగా భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. మేడ్చల్‌లో వెయ్యి ఫీట్ల లోతు బోరు బావులు ఉన్నా వాటిలో చుక్కనీరు లేదు.

ప్రధాన చెరువుల్లో తగ్గుతున్న నీరు..

మేడ్చల్‌కు అధికంగా భూగర్భ జలాలు అందించే రెండు చెరువులు ఉన్నాయి. మేడ్చల్ పెద్ద చెరువుతో పాటు కాలనీల మధ్య తుమ్మ చెరువు ఉంది. గతంలో నీటితో ఎప్పుడూ ఇవి నిండుగా ఉండేవి. ప్రస్తుతం చెరువులు ఎండిపోకపోయినా నీటి మట్టం తగ్గడంతో చెరువుకు దూరంగా ఉన్న కాలనీలకు భూగర్భ జలాలు అందకపోవడంతో ఆ ప్రాంతాల్లో నీటికి తిప్పలు తప్పడం లేదు.

తొమ్మిదేళ్ల తర్వాత మేడ్చల్‌లో ట్యాంకర్ల హవా

మేడ్చల్‌కు మిషన్ భగీరథ పథకం రాకముందు వేసవి వచ్చిందంటే ట్యాంకర్లు కనిపించేవి. గతంలో వేసవి ఆరంభంలోనే నీటి ఎద్దడి ఏర్పడి అందరూ ట్యాంకర్ల ద్వారానే నీటిని తెప్పించుకునేవారు. తొమ్మిదేళ్ల క్రితం నాటి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మేడ్చల్‌కు ప్రత్యేకంగా రూ.42 కోట్లు వెచ్చించి నీటికి ఇబ్బందులు లేకుండా చేశారు. అదే సమయంలో ఇంటింటికీ నీటి సరఫరా కావడంతో సమస్య పూర్తిగా పోయింది. వందల సంఖ్యలో ట్యాంకర్లు తిరిగే నాటి నుంచి నేటి వరకు ట్యాంకర్లు కనిపించేవి కాదు. వర్షాభావ పరిస్థితుల కారణంగా మళ్లీ ట్యాంకర్లు కనిపిస్తున్నాయి. నెల రోజుల క్రితం వరకు లేని ట్యాంకర్లు ప్రస్తుతం కాలనీల్లో పదుల సంఖ్యలో నీటిని సరఫరా చేస్తున్నాయి.

ఒక్కో ట్యాంకర్‌కు రూ.600

మేడ్చల్ శివార్లలో బోరు బావుల వద్ద నీరు పుష్కలంగా ఉండటంతో ట్యాంకర్ వ్యాపారులు అక్కడి నుంచి నీరు తెస్తూ రూ.600కు ఒక్కో ట్యాంకర్ నీటిని విక్రయిస్తున్నారు. ట్యాంకర్‌కు రూ.600, డ్రైవర్‌కు రూ.50 ఇలా రోజుకు పెద్ద భవనాల వారు నీటి కోసం రూ.650 వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది.

నెలరోజుల్లో మారిన వ్యవస్థ..

నెల రోజుల క్రితం వరకు మేడ్చల్‌లో నీటికి కష్టాలు రావనుకున్నారు. నెల రోజుల నుంచి భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో వ్యాపారులు మూలకున్న ట్యాంకర్ల దుమ్ము దులిపారు. మూలకు పడ్డ ట్యాంకర్లకు రిపేర్లు చేయించి తిరిగి పరుగులు పెట్టిస్తున్నారు. ప్రతిరోజూ కాలనీల్లో 20 నుంచి 30 ట్యాంకర్లు తిరుగుతున్నాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఒక్కో ట్యాంకర్ డ్రైవర్ రోజుకు 5 నుంచి 7 ట్యాంకర్ల నీటిని సరఫరా చేస్తున్నాడు.

ఒక్క ట్రిప్పు ఉండేది కాదు.



నెల రోజుల క్రితం ఒక్క ట్యాంకర్ నీటిని కూడా ఎవరూ బుక్ చేసేవారు కాదు. నీటి ట్యాంకర్ వ్యాపారం ఆపేసి ట్రాక్టర్‌తో ఇతర పనులు చేసుకున్నాం. ప్రస్తుతం రోజుకు 20 వరకు బుకింగ్‌లు వస్తున్నాయి. ప్రతిరోజూ ఏడు ట్యాంకర్ల వరకూ నీటిని సరఫరా చేస్తున్నాం.

– నర్సింహారెడ్డి

వ్యాపారం పెరిగింది



నాలుగైదేళ్ల నుంచి ఇళ్లలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసే వ్యవస్థ పూర్తిగా పోయింది. గతంలో వేసవి వచ్చిందంటే నీటికి గిరాకీ ఎక్కువగా ఉండేది. ఇళ్లకు బదులు కంపెనీలు, ఇతర అవసరాలకు నీటిని సరఫరా చేసే వాళ్లం. ఈ సంవత్సరం బోర్లు ఎండిపోవడంతో నీటి వ్యాపారం పెరిగింది.

– ఎం.సురేష్

కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు



కేసీఆర్‌ను సన్మానిస్తున్న మాజీ ఎంపీపీ దంపతులు

మేడ్చల్: ఉగాది సందర్భంగా మేడ్చల్‌కు చెందిన బీఆర్ఎస్ నేతలు మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసి సన్మానించి పండగ శుభాకాంక్షలు తెలిపారు. నాయకులంతా కలిసి ఎర్రవల్లి ఫాంహౌజ్‌కు వెళ్లి కేసీఆర్‌ను కలిశారు. మాజీ ఎంపీపీ పద్మజగన్‌రెడ్డి దంపతులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, నాయకులు రఘుపతిరెడ్డి, సుదర్శన్, మాజీ సర్పంచ్ మహేందర్, రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.



కేసీఆర్‌ను కలిసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్

చలివేంద్రాలతో ఎంతో ఉపయోగం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ జంగయ్యయాదవ్

బోడుప్పల్: వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చడంలో చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని 1వ డివిజన్ కార్పొరేటర్ బింగి జంగయ్యయాదవ్ అన్నారు. బీజేవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెంగిచర్ల జలమండలి కార్యాలయం వద్ద, మై విలాస్ దగ్గర ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని, పాదచారులు, ద్విచక్ర వాహనదారుల దాహార్తిని తీర్చే నిమిత్తం ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. బీజేవై ఫౌండేషన్ ఫౌండర్ బింగి యోగేష్ యాదవ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మల్లాపూర్: గుర్తు తెలియని మృతదేహం మల్లాపూర్ మానిక్‌చెంద్ చౌరస్తాలోని బస్టాండ్‌లో సోమవారం రాత్రి లభ్యమైంది. మల్లాపూర్ సెక్టార్ ఎస్ఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం మృతిచెందిన వ్యక్తి బ్లూకలర్ షర్ట్, డాట్స్ పాయిట్, 5.8 అడుగుల ఎత్తు ఉన్నాడు. తెలిసిన వారు ఎవరైనా ఉంటే నాచారం పోలీస్‌స్టేషన్ సంబంధించిన నంబర్‌కు ఫోన్: 87126 62149 సంప్రదించాలన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

జిల్లా భూగర్భ జలశాఖ అధికారి రేవతి



సాక్షి, మేడ్చల్ జిల్లా: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో భూగర్భ జలమట్టం గణనీయంగా పడిపోతున్న నేపథ్యంలో ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని జిల్లా భూగర్భ జలశాఖ అధికారి రేవతి సూచించారు. గత నెల మార్చిలో జిల్లాలో భూగర్భ జలమట్టం 12.45 మీటర్ల లోతున ఉండగా, గతేడాది మార్చిలో 9.50 మీటర్ల లోతు నమోదైనట్లు ఆమె పేర్కొన్నారు. గతేడాదితో పోల్చుకుంటే జిల్లా సరాసరి నీటి మట్టం దాదాపు మూడు మీటర్ల లోతుకు పడిపోయాయన్నారు. గతేడాది మార్చితో పోల్చుకుంటే ప్రస్తుతం జిల్లాలో అత్యధికంగా ఎంసీపల్లిలో 10.46 మీటర్లు, కూకట్‌పల్లిలో 6.90, కుత్బుల్లాపూర్‌లో 3.50, బాచుపల్లిలో 2.86 మీటర్ల లోతుకు భూగర్భ జల నీటిమట్టం పడిపోయిందన్నారు. భూగర్భ జలమట్టం తగ్గుదల నేపథ్యంలో రైతులు పంట మార్పిడికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అలాగే, జిల్లా ప్రజలు చట్టప్రకారం బోరు బావుల తవ్వకాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని కోరారు. రానున్న ఎండాకాలంలో నీటి ఎద్దడిని అధిగమించడానికి నీటిని పొదుపుగా, అవసరానికి తగ్గట్లు వాడుకోవాలన్నారు. ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం, నివాస అపార్టుమెంట్లు, గ్రూప్ హౌసింగ్ సొసైటీలు, వాణిజ్య వినియోగం, పారిశ్రామిక అవసరాలు, మౌలిక సదుపాయాల వినియోగం, మైనింగ్ ప్రాజెక్టులు, ప్యాకేజ్డ్ వాటర్ సప్లై, బల్క్ వాటర్ సప్లై వినియోగానికి భూగర్భజల అధికారి నుంచి ఎన్ఓసీ పొందడం తప్పనిసరని ఆమె తెలిపారు. అలాగే, బోర్‌వెల్ డ్రిల్లింగ్ కోసం టీఎస్ఐ పాస్ వెబ్ పోర్టల్‌లో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లాలో రిగ్గులన్నీ భూగర్భజల శాఖ కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోవాలని ఆమె కోరారు.

మోదీని మూడోసారి ప్రధానమంత్రిని చేయాలి



హబ్సిగూడలో బీజేపీ బూత్ స్థాయి సమావేశం

హబ్సిగూడ: హబ్సిగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కక్కిరేని హరీష్ ఆధ్వర్యంలో మంగళవారం బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని అన్ని బూత్‌లకు బూత్ అధ్యక్షులు, కో–ఆర్డినేటర్లను నియమించారు. ఈ సందర్భంగా కక్కిరేని హరీష్ మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ గెలిస్తేనే సమగ్రాభివృద్ధి జరుగుతుందన్నారు. మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి నరేంద్రమోదీని మూడవసారి ప్రధానమంత్రిని చేయాలన్నారు. ఇందుకు ప్రతి బీజేపీ నాయకుడు, కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్, నాయకులు పెంటపల్లి వెంకన్న, లక్ష్మణ్, పడతియానాయక్, రాజునాయక్, రమేష్‌నాయక్, శ్రీనివాస్, కృష్ణ, సురేష్, హరిబాబు, లతావెంకట్‌రెడ్డి, గీత, అశోక్, శివగౌడ్, అరవింద్, గోపాలకృష్ణ, సచిన్, మహేష్, సాయి, మల్లయ్య పాల్గొన్నారు.

Ugadi Celebrations

ఉత్సాహంగా ఉగాది

కీసర: నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలతో పాటు కీసర మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం ప్రజలు ఉగాది పండగను ఘనంగా నిర్వహించుకున్నారు. నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలో నిర్వహించిన ఉగాది పండుగ ఉత్సవాల్లో మున్సిపల్ చైర్మన్లు కౌకుట్ల చంద్రారెడ్డి, వసుపత్రి ప్రణీతాశ్రీకాంత్‌గౌడ్, వైస్ చైర్మన్లు బండారి మల్లేష్‌యాదవ్, మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. చీర్యాల దేవాలయం వద్ద నిర్వహించిన ఉగాది ఉత్సవాల్లో ఎంపీపీ ఇందిరాలక్ష్మీనారాయణ, ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, కీసరగుట్టలో ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ తదితరులు పాల్గొన్నారు.





గోధుమకుంట గ్రామంలో మాజీ సర్పంచ్ మహేందర్‌రెడ్డి, గ్రామస్తులు

పంచాంగం ఆవిష్కరణ

ఘట్‌కేసర్: అవుషాపూర్ శివాలయంలో ఆలయ పూజారి సాకేత్‌వర్మ ఆధ్వర్యంలో క్రోధి నామ సంవత్సరం పంచాంగం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మల్లారెడ్డి, కొండల్‌రెడ్డి, ఐలయ్యయాదవ్, మోహన్‌రెడ్డి, జంగయ్యముదిరాజ్, శంకర్‌గౌడ్, వామన్‌రెడ్డి, వెంకటేశ్, దయాకర్‌రెడ్డి, వీరేశం, సదానంద్‌రెడ్డి, లక్ష్మణ్‌యాదవ్, మల్లేశ్, భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అవుషాపూర్‌లో పంచాంగం ఆవిష్కరిస్తున్న కొండల్‌రెడ్డి, జంగయ్యముదిరాజ్, సాకేత్‌శర్మ

ఘనాపూర్‌లో..

ఘట్‌కేసర్: తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం వేడుకలు మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఘనాపూర్ సీతారామాంజనేయ ఆలయంలో జరిగిన పంచాంగ శ్రవణంలో కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచులు మమత, రూప్‌సింగ్, సంజీవగౌడ్, మాజీ ఉప సర్పంచ్ సత్తయ్యగౌడ్, గోవర్ధన్‌గౌడ్, సురేశ్, స్థానికులు పాల్గొన్నారు.



ఘనాపూర్‌లో పంచాంగ శ్రవణంలో..



అన్నోజిగూడ అయ్యప్ప గుడిలో పంచాగం వింటున్న ప్రజలు

అన్నోజిగూడ అయ్యప్ప ఆలయంలో..

పోచారం: మున్సిపాలిటీ పరిధిలోని పలు ఆలయాల్లో ఉగాది వేడుకల్లో భాగంగా పంచాంగ శ్రవణం నిర్వహించారు. అన్నోజిగూడలోని అయ్యప్ప ఆలయం, గాయత్రీపీఠం, సంస్కృతి టౌన్‌షిప్‌లోని కళావేదిక వద్ద నిర్వహించిన పంచాంగ శ్రవణం కార్యక్రమంలో ప్రజలతో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. శ్రీక్రోధి నామ సంవత్సరంలో అందరికీ శుభాలే జరగాలని ఆకాంక్షించారు.

మేడ్చల్ ప్రాంతంలో..

మేడ్చల్: తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని మేడ్చల్ మున్సిపాలిటీలో, మేడ్చల్ మండలంలోని వివిధ ప్రాంతాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.



అత్వెల్లి హనుమాన్ ఆలయంలో పంచాంగ శ్రవణం



కీసరగుట్టలో పంచాంగ శ్రవణ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగలింగం



కీసరగుట్టలో ఉగాది సందర్భంగా స్వామివారికి పల్లకి సేవ



ఉగాది పచ్చడి అందజేస్తున్న యువతి



జవహర్‌నగర్‌లోని బీరప్ప దేవాలయంలో మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్, కార్పొరేటర్ నిహారిక



జవహర్‌నగర్‌లోని బీరప్ప దేవాలయంలో మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు

జిల్లా కోర్టులో ఇఫ్తార్ విందు

కుషాయిగూడ: రంజాన్ సందర్భంగా కుషాయిగూడలోని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోర్టులో సోమవారం రాత్రి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ మధుసూదన్‌రావు, అడిషనల్ జడ్జి విక్రమ్‌కుమార్ హాజరై ఇఫ్తార్ విందును ప్రారంభించి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ జడ్జి అరుణ్‌తేజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.అమరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మోహన్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి జిల్లా కోర్టులో ఇఫ్తార్ విందులో జస్టిస్ బీఆర్ మధుసూదన్‌రావు